నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

- ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, మే 25: జిల్లాలో నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. కోర్టు డ్యూటీ అధికారులతో సమన్వయం చేసుకొని పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జీషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో, గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులను త్వరగా విచారణ చేయాలన్నారు. కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ వాడాలన్నారు. పాతనేరస్తులపై పూర్తిస్థాయి నిఘా ఉంచాలన్నారు. జూన్ 8న జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ వాహనాలను సర్వీసింగ్ చేసేందుకు, వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు వాహనాల సర్వీసింగ్ ర్యాంప్‌ను ఎస్పీ ప్రారంభించారు. కార్యక్రమాల్లో డీఎస్పీ లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, సీఐలు శివశంకర్, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరరాజ బ్యాటరీ పరిశ్రమను నిలిపివేయాలి

పాలమూరు, మే25 : మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ 4వవార్డు ఎదిర, దివిటిపల్లి, అంబటిపల్లి, సిద్దయపల్లి గ్రామాల సమీపంలో స్థాపిస్తున్న అమరరాజ బ్యాటరీ పరిశ్రమను వెంటనే నిలిపివేయాలి శనివారం పరసరాల ప్రాంతాల ప్రజలు టీఎస్ఐఐసీ శంషాబాద్ జోనల్ కార్యాలయ అధికారి రవికి వినతిపత్రం అందజేశారు. దయచేసి ఐటీ పరిశ్రమలను స్థాపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శివశంకర్, సూద నర్సింహులు, రాములు, ముయ్యలి సత్యం, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, భానుచందర్, చిన్నకృష్ణ, కృష్ణ, రాజు, అమర్నాథ్‌రెడ్డి, నాగరాజు, నాని పాల్గొన్నారు.

గ్లోబల్ ఐకాన్ అవార్డు గ్రహీతకు సన్మానం

రిషికుమార్‌ను సన్మానిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్ టౌన్/ఊట్కూర్, మే 25: మండలంలోని నిడుగుర్తికి చెందిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజిక కార్యకర్త రిషికుమార్ గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రిషికుమార్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కావలి తాయప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జడ్చర్ల టౌన్, మే 25 : జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సి. చెన్నయ్య(56) మహబూబ్‌నగర్ దవాఖానాలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా నడిగడ్డ గ్రామానికి చెందిన చెన్నయ్య నాలుగేండ్లుగా జడ్చర్లలో నివాసముంటూ సాపల వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 24న జడ్చర్ల నుంచి గోప్లాపూర్ గ్రామానికి వ్యాపారం నిమిత్తం చెన్నయ్య బైక్‌పై వెళ్తుండగా, ఆకస్మాత్తుగా ఎద్దులు దూసుకొచ్చి ఢీకొన్నాయి. దీంతో చెన్నయ్య తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు గుర్తించి అతడిని చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించగా, అక్కడే చికిత్స పొందుతూ చెన్నయ్య మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు.

నేటి నుంచి బొడ్రాయి వార్షిక పూజలు

దేవరకద్ర రూరల్(కొకుంట్ల), మే 25 : కొకుంట్ల మండల కేంద్రంలో ఈ నెల 26 నుంచి బొడ్రాయి, పెద్దమ్మ, కోట మైసమ్మ, కర్రెమ్మ గ్రామ దేవతల రెండో వార్షిక పూజలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

తేది: 25-05-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడము ఏమనగా, నేను J. మహేశ్వర్ జి, తండ్రి J. కృష్ణాజి, వృత్తి: వ్యాపారము, R/o ఇ. నం: 1-7-41/b, ఓల్డ్ గార్డెన్, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మండలము, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, వార్డు నం.1, బ్లాకు నం.7 లో గల షాటు నం.54 యొక్క వైశాల్యం 166.6 చ.గం.ల షాటుకు సంబంధించిన డాక్యుమెంట్ నం. 1486/1994, రిజిస్టర్ విక్రయ దస్తావేజులు రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుంచి నా ఇంటికి ఆటోలో వెళ్తున్నప్పుడు ఎక్కడో పడిపోయాయి. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో క్రింది అడ్రసుకు సంప్రదించగలరు. ఇట్టి డాక్యుమెంట్ తెచ్చిన వారికి తగిన పారితోషకము ఇవ్వబడును.

అస్థి షెడ్యూలు :- మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ మండలము, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, వార్డు నం.1, బ్లాకు నం.7 లో గల షాటు యొక్క వైశాల్యం 166.6చ.గం.లు సరియగు 139.00 చ.మీ.లు.

ఈ యొక్క షాటుకు హద్దులు:- తూర్పు : షాటు నం.53, **పడమర:** షాటు నం.55, **ఉత్తరం :** 30.0 ఫీట్ల రోడ్, **దక్షిణం :** 30.0 ఫీట్ల రోడ్.

J. మహేశ్వర్ జి తండ్రి J. కృష్ణాజి,
R/o ఇ.నం. 1-7-41/b,
ఓల్డ్ గార్డెన్, మహబూబ్‌నగర్.
Cell:7660892306.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త సాధారణ ప్రజానీకానికి తెలియజేయడము ఏమనగా, నా క్లయింటు Mr. పియూష్ అగర్‌వాల్ తండ్రి నరేష్ అగర్‌వాల్, నివాసము : ఇం.నెం. 8-2-268/2/B/4, బంజారా హిల్స్, హైదరాబాద్ వారు ఈ క్రింద తెలిపిన గ్రామము అన్నాసాగర్, మండలము భూత్పూర్, జిల్లా మహబూబ్‌నగర్ సర్వే నెం.47/ఈ, విస్తీర్ణము 0.3900 గుంటలు గల వ్యవసాయ పొలము అన్నాసాగర్ గ్రామ పరిధిలో వున్నది. ఇట్టి పొలమును అమ్ముటవారు అయిన మహ్మమద్ రఫూఫ్ తండ్రి మహమ్మద్ బురాన్, వయస్సు 50 సం॥లు గల అనువారి నుండి నా క్లయింటు Mr. పియూష్ అగర్‌వాల్ గారు పైన తెలిపిన సర్వే నెంబరు యొక్క వ్యవసాయ పొలమును కొనుగోలు చేయుట కొరకు అమ్ముటవారికి రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు) టోకెన్ అమౌంట్‌గా, చెక్ నెం.313068, తేది:22-05-2024 యాక్సిస్ బ్యాంక్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా ఇచ్చివున్నారు. ఈ క్రయ విక్రయము పై ఎవరికైన ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని వున్న యెడల ఈ క్రింది అడ్రస్‌కు 10 రోజులలోపు ఈ క్రింద సూచించిన వారికి తెలియ పర్చగలరు. లేని పక్షంలో ఈ వ్యవసాయ పొలము పై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింటు పూర్తి శాశ్వత అగ్రిమెంట్ చేసుకొనగలరు. దీని తరువాత ఎలాంటి ఆక్షేపణలు వచ్చిన చెల్లనేరవు అని తెలియజేయడము అయినది.

L. KARUNA KANTH Advocate,
H.No.1-4-12, Rajendrangar, Mahabubnagar
Cell: 9966242007

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త సాధారణ ప్రజానీకానికి తెలియజేయడము ఏమనగా, నా క్లయింటు Mr. పియూష్ అగర్‌వాల్ తండ్రి నరేష్ అగర్‌వాల్, నివాసము : ఇం.నెం. 8-2-268/2/B/4, బంజారా హిల్స్, హైదరాబాద్ వారు ఈ క్రింద తెలిపిన గ్రామము అన్నాసాగర్, మండలము భూత్పూర్, జిల్లా మహబూబ్‌నగర్ సర్వే నెం.47/ఈ, విస్తీర్ణము 0.3900 గుంటలు గల వ్యవసాయ పొలము అన్నాసాగర్ గ్రామ పరిధిలో వున్నది. ఇట్టి పొలమును అమ్ముటవారు అయిన మహ్మమద్ యూసూఫ్ తండ్రి మహమ్మద్ జహంగీర్, వయస్సు 48 సం॥లు గల అనువారి నుండి నా క్లయింటు Mr. పియూష్ అగర్‌వాల్ గారు పైన తెలిపిన సర్వే నెంబరు యొక్క వ్యవసాయ పొలమును కొనుగోలు చేయుట కొరకు అమ్ముటవారికి రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు) టోకెన్ అమౌంట్‌గా, చెక్ నెం.313067, తేది:22-05-2024 యాక్సిస్ బ్యాంక్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా ఇచ్చివున్నారు. ఈ క్రయ విక్రయము పై ఎవరికైన ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని వున్న యెడల ఈ క్రింది అడ్రస్‌కు 10 రోజులలోపు ఈ క్రింద సూచించిన వారికి తెలియ పర్చగలరు. లేని పక్షంలో ఈ వ్యవసాయ పొలము పై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింటు పూర్తి శాశ్వత అగ్రిమెంట్ చేసుకొనగలరు. దీని తరువాత ఎలాంటి ఆక్షేపణలు వచ్చిన చెల్లనేరవు అని తెలియజేయడము అయినది.

L. KARUNA KANTH Advocate,
H.No.1-4-12, Rajendrangar, Mahabubnagar
Cell: 9966242007

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త సాధారణ ప్రజానీకానికి తెలియజేయడము ఏమనగా, నా క్లయింటు Mr. పియూష్ అగర్‌వాల్ తండ్రి నరేష్ అగర్‌వాల్, నివాసము : ఇం.నెం. 8-2-268/2/B/4, బంజారా హిల్స్, హైదరాబాద్ వారు ఈ క్రింద తెలిపిన గ్రామము అన్నాసాగర్, మండలము భూత్పూర్, జిల్లా మహబూబ్‌నగర్ సర్వే నెం.47/E, విస్తీర్ణము 0.3800 గుంటలు గల వ్యవసాయ పొలము అన్నాసాగర్ గ్రామ పరిధిలో వున్నది. ఇట్టి పొలమును అమ్ముటవారు అయిన మహ్మమద్ సర్దార్ తండ్రి మహమ్మద్ హనీఫ్, వయస్సు 58 సం॥లు గల అనువారి నుండి నా క్లయింటు Mr. పియూష్ అగర్‌వాల్ గారు పైన తెలిపిన సర్వే నెంబరు యొక్క వ్యవసాయ పొలమును కొనుగోలు చేయుట కొరకు అమ్ముటవారికి రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు) టోకెన్ అమౌంట్‌గా, చెక్ నెం.313069, తేది:22-05-2024 యాక్సిస్ బ్యాంక్, బంజారాహిల్స్, హైదరాబాద్ ద్వారా ఇచ్చివున్నారు. ఈ క్రయ విక్రయము పై ఎవరికైన ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని వున్న యెడల ఈ క్రింది అడ్రస్‌కు 10 రోజులలోపు ఈ క్రింద సూచించిన వారికి తెలియ పర్చగలరు. లేని పక్షంలో ఈ వ్యవసాయ పొలము పై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింటు పూర్తి శాశ్వత అగ్రిమెంట్ చేసుకొనగలరు. దీని తరువాత ఎలాంటి ఆక్షేపణలు వచ్చిన చెల్లనేరవు అని తెలియజేయడము అయినది.

L. KARUNA KANTH Advocate,
H.No.1-4-12, Rajendrangar, Mahabubnagar
Cell: 9966242007

కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

- సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 25: శనివారం జిల్లా సమీకృత అధికారుల భవనంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్ మాట్లాడుతూ సోమవారం నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది అందరికీ కౌంటింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా జూన్ 4న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఇతర శిక్షణ అధికారులు బాలుయాదవ్ బైకాని, దుంకుడు శ్రీనివాస్, శ్రీకాంత్, గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాలమూరు, మే25 : మహబూబ్‌నగర్ పట్టణంలోని కోస్గి రోడ్ ఫీడర్‌కు ఆదివారం ఉదయం నిర్వహణ, మరమ్మతు పనులు చేస్తున్న కారణంగా అలీ మసీదు, పాపిరెడ్డి కాంపౌండ్, టీడీగుట్ట, మైదాన్, ఫైర్‌స్టేషన్, కలీల్‌చౌక్, కోయిలకొండ ఎక్స్‌రోడ్ ఏరియాలో ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు టౌన్-2 ఏఏఈ ఆదిత్య తెలిపారు.

మాగనూరులోనూ..

మాగనూరు, మే 25: మాగనూరు మండలం కేంద్రంలోని సబ్ స్టేషన్ 33కేవీ లైన్ పరిధిలోని పలుగ్రామాల్లో ఆదివారం కరెంటు కోతలు ఉంటాయని మండల విద్యుత్ అధికారి దేవేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. మాగనూరు, వర్కూర్, ఓబులాపూర్, పెగడబండ, అమ్మపల్లి, వడ్వాట్ గ్రామాల్లో ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

ఇసుక డంప్ సీజ్

ఇసుకను సీజ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

మూసాపేట(అడ్డాకుల), మే 25 : అడ్డాకుల మండలం కందూరు శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను శనివారం గిర్దావర్ సాహేత్ సీజ్ చేశారు. రెండు వారాలుగా పగలు అనుమతి పేరుతో రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. కందూరుకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న క్రషర్ వెనుకభాగంలో ఇసుకను డంప్ చేసి రాత్రి సమయంలో టిప్పర్లతో తరలించేందుకు యత్నిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. శనివారం ఉదయం గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు 'నమస్తే తెలంగాణ' విలేకరి ఫొటో తీసేందుకు వెళ్లగా, సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గిర్దావర్ సాహేత్, జూనియర్ అసిస్టెంట్ వెంకటరత్నం, రికార్డు అసిస్టెంట్ రాజశేఖర్ ఇసుకను సీజ్ చేశారు. దాదాపు 10ట్రిప్పుల ఇసుక ఉన్నట్లుగా నివేదిక తయారు చేసి సీజ్ చేసినట్లు తెలిపారు. ఆ ఇసుక డంప్‌ను కందూరు గ్రామ పంచాయతీకి అప్పగించినట్లు వెల్లడించారు.

డీసీఎం బోల్తా : తప్పిన ప్రమాదం

మూసాపేట (అడ్డాకుల), మే 25 : మండలంలోని అడ్డాకుల జాతీయ రహదారిపై బస్సును ఓవర్‌టేక్ చేయబోయి డీసీఎం బోల్తాపడిన ఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు కోళ్ల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం మార్గమధ్యలో అడ్డాకుల స్నేహ చికెన్ పరిశ్రమ వద్దకు రాగానే ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సును ఓవర్‌టేక్ చేయబోయి అదుపుతప్పి బోల్తాపడింది. డీసీఎం రోడ్డుకు అడ్డంగా బోల్తాపడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు, ఎల్‌అండ్‌టీ సిబ్బంది 2గంటల పాటు శ్రమించి డీసీఎంను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. డీసీఎంలో ఉన్న కోళ్లు 80శాతం అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

పంచాయతీ కార్యదర్శులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

- స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలి
- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, మే 25: జిల్లాలో అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఇంకా ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించడం లేదని, ప్రధాన రహదారులపై మురుగునీరు నిల్వ ఉంటుందన్నారు. పులిమామిడి, నర్వ, మరికల్, దామరగిద్ద మండలాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, రోడ్లపైనే మురుగు ఉండటాన్ని తానే స్వయంగా చూశానని చెప్పారు. ఆయా మండలాల్లో నేటి నుంచి వారం పాటు పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొన్ని మండల కేంద్రాల్లో విద్యుత్ స్తంభాలు, విగ్రహాల ఏర్పాటును రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇకపై తప్పుడు అనుమతులు ఇవ్వరాదని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు వేగవంతం చేయాలి

మిడ్జిల్, మే 25: అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు వేగవతం చేయాలని జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో నిర్దేశిత గడువు తేదీలోపు పనులను పూర్తి చేయాలన్నారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీ తాంజలి, ఏఈ అశ్రత్, ఎంపీవో అనురాధ ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న జెడ్పీవైస్‌చైర్మన్ యాదయ్య

జడ్చర్లటౌన్, మే25: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన నాగేశ్ కుటుంబాన్ని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య పరామర్శించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయాన్ని తెలుసుకున్న యాదయ్య శనివారం నా గేశ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, స త్యం, వెంకటయ్య, రమణ, బాలరాజుగౌడ్, శ్రీధర్, చెన్నయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

హరితహారానికి ఏర్పాట్లు చేయాలి

భూత్పూర్, మే 25 : హరితహారం కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో ప్రభాకరాచారి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో హరితహారం కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దన్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు

జడ్చర్లటౌన్, మే25: జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతంలో నివాసముంటున్న వివాహిత నందిని(22) అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ టి.డి.గుట్టకు చెందిన నందినికు జడ్చర్లకు చెందిన మోహన్‌తో ఐదేండ్ల క్రితం వివాహమైంది. ఈనెల 24న భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో నందిని తన కూతురితో కలిసి ఇంటినుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం కుటుంబసభ్యులు గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం నందిని తల్లి వెంకటమ్మ జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

లైసెన్స్ లేని డీలర్ల వద్ద విత్తనాలు కొనొద్దు



నేరెడుగంలో రైతులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి సుదర్శన్ గౌడ్

మాగనూర్, మే 25 : రైతులు దళారులను నమ్మి లైసెన్స్ లేని డీలర్ల వద్ద విత్తనాలు కొనరాదని మాగనూర్, కృష్ణ ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ చెప్పారు. శనివారం మాగనూరు మండలం నేరెడుగంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు రాబోయే వానకాలం పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆఫర్ల పేరుతో విక్రయించే విత్తనాలు కొని మోసపోవద్దని చెప్పారు. గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు మీకు అందుబాటులో ఉన్న వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలని, పక్క జిల్లా, రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి, ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మితే తెలియజేయాలని కోరారు. పంట దిగుబడి వచ్చి, కాలం అయిపోయే వరకు విత్తనాల బిల్లును రైతులు కచ్చితంగా భద్రపరుచుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన (గడువు)తేదీలు సరిగా ఉన్నాయా లేవో సరిచూసుకోవాలని, తీసుకున్న బిల్లు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం,బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, ధరను పరిశీలించాలని సూచించారు. విత్తన సంచులు చిరిగినా, రంధ్రాలు ఉన్నా, తడిసినా కొనుగోలు చేయొద్దని, విత్తన ప్యాకెట్లు నిల్వ ఉంచినప్పుడు తేమశాతం చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ఏలియా, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన డీలర్లతోనే విత్తనాలు కొనాలి

కృష్ణ, మే 25 : రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని ఏఈవో మానస అన్నారు. శనివారం మండలంలోని మురహరిదొడ్డిలో రైతులకు విత్తనాల కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొందరు దళారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించి మోసం చేస్తుంటారని, అటువంటి వ్యక్తులపై జాగ్రత్త పాటించి కేవలం గుర్తింపు పొందిన షాపులలో విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న రైతుబీమా, పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు

బాలానగర్, మే 25 : గ్రామాల్లో రైతులకు నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాలు విక్రయిస్తే, విత్తన విక్రయ కేంద్రాల డీలర్ల లైసెన్స్‌లు రద్దు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం మండలంలోని విత్తనకేంద్రాల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విత్తన విక్రయాలకు సంబంధించిన పూర్తి వివరాలను సూచిక బోర్డుపై కచ్చితంగా నమోదు చేయాలని, రికార్డులు కూడా ఉండాలని చెప్పారు. లూజు విత్తనాలు విక్రయించవద్దన్నారు. నకిలీ విత్తనాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు ఖరీదు చేసినప్పుడు వాటికి సంబంధించిన బిల్లులు, రసీదులు తప్పక తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కేతిరెడ్డిపల్లి, హేమాజిపూర్, ఉడిత్యాల, చిన్నరేవల్లి, పెద్దాయపల్లి గ్రామాల్లో విత్తన విక్రయ కేంద్రాలను వ్యవసాయ విస్తరణాధికారులు ప్రత్యూష, శ్వేత, మానస, నాగరాజు తదితరులు తనిఖీ చేశారు.

కొనసాగుతున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నారాయణపేటరూరల్, మే 25: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు శనివారం ప్రశాంతంగా కొనసాగాయి. ప్రథమ సంవత్సరం ఆంగ్లం పరీక్షకు సెట్ నెంబర్-సి ప్రశ్నపత్రం ఎంపిక చేశారు. జనరల్‌లో 1,040 మందికి గాను 993 మంది పరీక్ష రాశారు. 47మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 64మంది విద్యార్థులకు గాను 62మంది హాజరుకాగా, ఇద్దరు గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం ఆంగ్లం పరీక్షకు సెట్ నెంబర్-ఎ ఎంపిక చేశారు. జనరల్‌లో 312 మందికి గానూ 299 మంది హాజరు కాగా, 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 14మందికి, 13 మంది హాజరయ్యారు. డీఈసీ బృందం మద్దూర్, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం మక్తల్, సిట్టింగ్ స్క్వాడ్ బృందం మరికల్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

ప్రశాంతంగా పరీక్షలు..

పాలమూరు, మే25: మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రెండో రోజు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ తెలిపారు. శనివారం 21 కేంద్రాల్లో ఇంగ్లిష్ పరీక్ష నిర్వహించగా, మొదటి సంవత్సరం విద్యార్థులు 1,798మంది విద్యార్థులకు గాను 1,689మంది హాజరయ్యారని, 109మంది గైర్హాజరయ్యారని తెలిపారు. రెండో సంవత్సరం పరీక్షకు 558 మంది విద్యార్థులకు గాను 509మంది హాజరుకాగా, 49 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

అంధుల పాఠశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, మే 25 : తెలంగాణ రాష్ట్ర వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాములు తెలిపారు. 6 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వరకు 40 శాతం అంధత్వం కలిగి, సర్టిఫికెట్‌ను ఉన్న అంధ